షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1St Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
సంపుటి : 3 సంచిక : 137
సోమవారం 25 మే 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## ఇరాన్ అణ్వాయుధాలను కోరుకోవడం లేదు అధ్యక్షుడు పెజెష్కియాన్



అణ్వాయుధాల కోసం తాము ప్రయత్నించడం లేదన్న ఇరాన్
పశ్చిమాసియాలో అశాంతికి ఇజ్రాయెలే కారణమని ఆరోపణ
ఇరాన్‌తో చర్చల్లో గణనీయమైన పురోగతి ఉందన్న అమెరికా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 24)

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. అణ్వాయుధాలను తాము కోరుకోవడం లేదని, ఈ విషయంలో ప్రపంచానికి హామీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ▶మిగతా 2లో

## 153 లక్షల టన్నుల చెత్త వదిలేసిన గత ప్రభుత్వం



ఇప్పటికే 85 లక్షల టన్నులు తొలగించాం
విజయవాడలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'లో మంత్రి నారాయణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 24)

'వైకాపా ప్రభుత్వం వదిలేసిన 153 లక్షల టన్నుల వ్యర్థాల్లో.. ఇప్పటికే 85 లక్షల టన్నుల చెత్తను తొలగించాం. మిగిలిన చెత్తనూ జూన్ చివరికి పూర్తిగా తొలగించాలనే లక్ష్యం పెట్టుకున్నాం. చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. విశాఖపట్టణం, గుంటూరులో ప్లాంట్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. ▶ 2లో

# ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనం



- ▶విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ రద్దు కాలేదని ప్రభుత్వం స్పష్టీకరణ
- ▶పశ్చిమాసియా యుద్ధం కారణంగా నెలరోజులు ఆలస్యం
- ▶పాఠశాలలు తెరిచేనాటికి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ
- ▶యూనిఫాం, బూట్లు, బ్యాగ్‌ల సరఫరాకు కొంత సమయం
- ▶వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్న మంత్రి నారా లోకేష్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 24)

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పూర్తిగా నిలిపివేసిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. ఈ ప్రచారం వందశాతం అవాస్తవమని, కిట్ల పంపిణీని ఆపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొన్ని అంతర్జాతీయ కారణాల వల్ల కిట్ల సరఫరాలో సుమారు నెల రోజుల జాప్యం జరుగుతోందని తెలిపారు.ప్రభుత్వం నిజాయతీగా జాప్యం గురించి వెల్లడిస్తే, దానిని వక్రీకరించి అసలు కిట్లే ఇవ్వరంటూ వైసీపీ పార్టీ విష ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనమని విమర్శించారు.పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ముడిసరుకుల ధరలు పెరగడం, రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో యూనిఫాం క్లాత్, బూట్లు, బ్యాగుల సరఫరా ఆలస్యమవుతోందని విద్యాశాఖ అధికారులు తెలిపినట్లు లోకేష్ వివరించారు. అయితే, జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ కచ్చితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు.మిగిలిన వస్తువులను కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేసేందుకు అధికారులు తయారీ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని లోకేష్ పేర్కొన్నారు.

## మొక్క జొన్న కొనుగోళ్లపై సీఎం కీలక నిర్ణయం మంత్రి తుమ్మల



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 24)

మొక్క జొన్న కొనుగోళ్లపై కేంద్రం స్పందించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం ఇప్పటికే కేటాయించిన రూ.4వేల కోట్లకు అదనంగా మరో రూ.1800 కోట్లు.. సీఎం కేటాయించారని చెప్పారు. ఈ ఏడాది రబీ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్రంలో మొక్కజొన్న భారీ దిగుబడుల వచ్చిన నేపథ్యంలో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. రూ.1100 కోట్లతో మొక్క జొన్న కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. పొద్దుతిరుగుడు పంట 25 శాతానికి మించి కొనుగోలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు మంత్రి తుమ్మల ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లాల వారీగా మొజొన్న కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రైతుల ప్రయోజనాలే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తుమ్మల స్పష్టం చేశారు.

## జగన్ ఆ నింద నుంచి తప్పించుకునేందుకే శాంతిదూత ముసుగు ధరించాడు

పయ్యావుల కేశవ్ తో కలిసి సీఎం రమేష్ ప్రెస్ మీట్
మాజీ సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 24)

వైసీపీ అధినేత జగన్ ఒక నటుడు, క్రిమినల్ అని, ఇప్పుడు హఠాత్తుగా శాంతిదూత ముసుగు వేసుకుని ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం విజయవాడలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ ఒక నేరస్తుడు అనే నింద జనాల్లోకి బలంగా వెళ్లిందని, ఇప్పుడా నింద నుంచి తప్పించుకునేందుకే జగన్ ప్రెస్ మీట్లు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి మంచి పనులు చేస్తే క్రిమినల్ ముద్ర పోతుంది కానీ, ప్రెస్ మీట్లలో పచ్చి అబద్ధాలు చెబితే పోదని హితవు పలికారు.

ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ.. “కరడుగట్టిన నేరస్థులకు కూడా తట్టని కుట్రలు, కుతంత్రాలతో వైఎస్ కుటుంబం పులివెందులలో ఒక అరాచక సామ్రాజ్యాన్ని నిర్మించింది. జగన్ తాత రాజారెడ్డిపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పోలీస్ రికార్డుల్లో అధికారికంగా రౌడీ షీట్ నమోదైంది. ఒక కులాన్ని అడ్డం పెట్టుకుని దొంగతనాలు చేయించడం, ఒక మైనింగ్ యజమానిని దారుణంగా హత్య చేసి ఆ గనులను అక్రమంగా చేజిక్కించుకోవడం వంటి చర్యలతో రాజారెడ్డి డబ్బు కూడగట్టారు. పులివెందుల ▶మిగతా 2లో

## ఎబోలాపై ఏపీ ప్రభుత్వం దృష్టి.. విమానాశ్రయాల్లో ప్రత్యేక నిఘా




ఆఫ్రికా దేశాల్లో వేగంగా పెరుగుతున్న ఎబోలా కేసులు
ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే రోడ్డు మార్గాలపై కూడా నిఘా

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 24)

ఆఫ్రికా దేశాలలో ఎబోలా వైరస్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ రంగంలోకి దిగింది. ముఖ్యంగా ఆఫ్రికాలోని కాంగో, ఉగాండా, సూడాన్ వంటి దేశాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే ప్రయాణికులకు ▶మిగతా 2లో

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలిసి నడుస్తాం: రూబియో



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 24)

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని, త్వరలో ఆ దేశ బృందం భారత్‌కు రాబోతోందని విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ తెలిపారు. భారత్ పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగశాఖ మంత్రి రూబియోతో చర్చల అనంతరం.. ఢిల్లీలో సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. అమెరికాతో ▶మిగతా 2లో

## ఇరాన్‌తో శాంతి ఒప్పందం.. తుది దశలో ఉందన్న ట్రంప్!

ఒప్పందం దాదాపు ఖరారైందని ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్
పాక్ ఆర్మీ చీఫ్, గల్ఫ్ దేశాల అధినేతలతో ఫోన్‌లో చర్చలు
ఒప్పందంలో భాగంగా హర్మూజ్ జలసంధిని పూర్తిస్థాయిలో తెరుస్తామని వెల్లడి
త్వరలో పూర్తి సమాచారం ప్రకటిస్తామన్న అమెరికా అధ్యక్షుడు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 24)



ఇరాన్‌తో ఒక విస్తృత శాంతి ఒప్పందం దాదాపు ఖరారైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ ఒప్పందం తుది దశలో ఉందని, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. శనివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు.

ఈ ఒప్పందంపై పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్, సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, టర్కీ, ఈజిప్ట్, జోర్డాన్, బహ్రెయిన్ దేశాల అధినేతలతో ఫోన్‌లో చర్చలు జరిపినట్లు ట్రంప్ వివరించారు. అమెరికా, ఇరాన్‌తో పాటు పలు ఇతర దేశాల మధ్య ఈ ఒప్పందంపై చర్చలు చాలావరకు పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. కేవలం తుది మెరుగులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో కూడా తాను ప్రత్యేకంగా మాట్లాడానని, ఆ చర్చలు కూడా సఫలమయ్యాయని ట్రంప్ అన్నారు.ఒప్పందంలోని కీలక అంశాలను ప్రస్తావిస్తూ ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిని పూర్తిస్థాయిలో తెరవనున్నట్లు ట్రంప్ స్పష్టం చేశారు. ఈ పరిణామం భారత్‌కు ఎంతో ముఖ్యమైనది. గల్ఫ్ దేశాల నుంచి భారత్‌కు అధికంగా చమురు దిగుమతులు జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు తగ్గితే ఇంధన ధరలు, ▶మిగతా 2లో

## జగన్ రక్తచరిత్ర అందరికీ తెలుసు.. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 'జీరో'నే: మంత్రి నారాయణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 24)

వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా మంత్రి పి. నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో రక్తచరిత్ర ఎవరిదో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ బాగా తెలుసని, జగన్ అండ్ కో ఎన్ని అసత్యాలు మాట్లాడినా జనం నమ్మే పరిస్థితిలో లేరని మండిపడ్డారు. వైఎస్ కుటుంబం, వైసీపీ రక్తచరిత్ర ప్రజలకు తెలుసు కాబట్టే... గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని, వచ్చే ఎన్నికల్లో వారికి సున్నా (జీరో) సీట్లు రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈరోజు నెల్లూరు జిల్లాలో నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.గత వైసీపీ హయాంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ▶మిగతా 2లో

# పోలీస్ సిబ్బందికి మెడికల్ క్యాంపు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 24)

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ సూచనలతో పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా 20 మంది పోలీసు సిబ్బందికి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. పొదిలి ప్రభుత్వ వైద్యాధికారి హేమంత్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి బిపి, షుగర్, ఎస్‌పిఓ 2 చెక్ చేశారు.

# ఎమ్మెల్యే తాటిపర్తి సమక్షంలో వైసీపీలో చేరిన టీడీపీ నాయకుడు బత్తుల



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మే 24)

యర్రగొండపాలెం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముఖ్య నాయకులు, కార్యకర్తల కోలాహలంతో సందడిగా మారింది. ఎర్రగొండపాలెం మండలం వీరభద్రపురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల శ్రీను ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బత్తుల శ్రీనుకి ఎమ్మెల్యే వైఎస్సార్సీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నాయకత్వం పై ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం మండల వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు ఎస్ఎండి రఫీకి ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 24)

మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత అయిన ఎస్ఎండి రఫీకి చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో అంతర్జాతీయ సాహితీ సంస్థ, శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జూన్ 6, 7 తేదీలలో రాజమహేంద్రవరం నగరంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా జరగబోయే ఏడవ ప్రపంచ తెలుగు సాహిత్య మహా సభలకు ఆయనను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఆయన పాత్రికేయులకు ఒక ప్రకటనలో తెలియపరిచారు. ముఖ్యంగా ఈ మహాసభలలో తెలుగు కేవలం ఒక భాష మాత్రమే కాదు, తెలుగుజాతి యొక్క సంస్కృతి, సాంప్రదాయాలకు చిరునామా అన్నారు. చరిత్రకు గర్వకారణం, భావాలకు, భాషకు, భవిష్యత్తుకు వెలుగునిచ్చే అక్షర దీపిక తెలుగు అన్నారు. అలాంటి తెలుగు వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా, వైభోగంగా తెలుగుజాతి ఔన్నత్యాన్ని నలు దిక్కులు పిక్కటిల్లెలా చాటి చెప్పాలన్న దృక్పథంతో ప్రతిష్టాత్మకంగా ఈ మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేదికలో తెలుగుజాతి సంస్కృతి, సంప్రదాయాలు, తెలుగు కలలు, తదితరముల పై చర్చిస్తారన్న విషయం పాఠకులకు విధితమే. మహా సంగమంగా నిలిచే ఈ మహాసభలకు దేశ విదేశాల నుండి అనేక మంది కవులు, రచయితలు, సాహితీవేత్తలు, కళాకారులు, కళాపోషకులు, భాషాభిమానులు ఈ సభలో పాల్గొంటారన్నారు. సాహితీ చరిత్రలో అత్యంత వైభవోపేతంగా, ఘనంగా నిలిచి పోయే ఈ మహాసభలకు తనను గుర్తించి, తనకు ఆహ్వానం పలికిన అంతర్జాతీయ సాహితీ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు, సంస్థ వారి మిత్రబృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

# ఇరాన్ అణ్వాయుధాలను కోరుకోవడం లేదు అధ్యక్షుడు పెజెష్కియాన్

స్థానిక మీడియా కథనాల ప్రకారం, అమెరికాతో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.“ఈ ప్రాంతంలో అశాంతిని కోరుకుంటున్నది తాము కాదు. జియోనిస్ట్ ప్రభుత్వం (ఇజ్రాయెల్) మాత్రమే యుద్ధాన్ని, అశాంతిని సజీవంగా ఉంచడానికి ప్రయత్నిస్తోంది” అని పెజెష్కియాన్ ఆరోపించారు. ‘గ్రేటర్ ఇజ్రాయెల్’ ప్రణాళికను ఇజ్రాయెల్ అనుసరిస్తోందని విమర్శించారు. దేశ గౌరవంతో చర్చల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని ఆయన తేల్చిచెప్పారు. ఇరాన్‌లో ఏ నిర్ణయమైనా సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్ఎన్ఎస్ సీ) పరిధిలోనే, సుప్రీం లీడర్ అనుమతితోనే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

మరోవైపు, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆదివారం న్యూఢిల్లీలో మాట్లాడుతూ, ఇరాన్‌తో దౌత్యపరమైన చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. రాబోయే గంటల్లో హార్మూజ్ జలసంధికి సంబంధించి ‘శుభవార్త’ వెలువడవచ్చని ఆయన సూచించారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరిని రూబియో మరోసారి పునరుద్ఘాటించారు.

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలిసి నడుస్తాం: రూబియో

ఒప్పందంలోని కొన్ని అంశాలపై భారత్ అభ్యంతరం చెబుతోందన్నారు. 140 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలే తమకు ముఖ్యమన్నారు.గల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించినట్లు రూబియో వెల్లడించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్- అమెరికా కలిసి నడుస్తాయన్నారు.“భారత్, అమెరికా రెండూ ఉగ్రవాద బాధిత దేశాలే. ఈ రెండూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు. వ్యూహాత్మక భాగస్వాములు. భారత్‌లో పర్యటించడం గర్వంగా ఉంది” అని అమెరికా విదేశాంగ మంత్రి అన్నారు.

**ప్రతి దేశంలో మూర్ఖులు ఉంటారు..**

అమెరికా వలసదారులకు మిత్రదేశమని మార్కో రూబియో బలంగా చెప్పారు. అగ్రరాజ్యంలో భారతీయులపై వివక్ష చూపటాన్ని మూర్ఖుల చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రతి దేశంలో మూర్ఖులు ఉంటారని.. వారు దేశానికి ఉన్న విస్తృతమైన విధానాలకు ప్రాతినిధ్య వహించరని పేర్కొన్నారు. ఈ విషయంలో భారతీయుల ఆందోళనలను సీరియస్‌గా తీసుకొంటామని పేర్కొన్నారు. “వీటికి ఎలా స్పందించాలో అర్థం కావడంలేదు. కానీ, వీటిని తీవ్రంగా పరిగణిస్తాము” అని పేర్కొన్నారు. అమెరికా సమాజాన్ని , ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దడంలో భారతీయుల పాత్రను ఆయన కొనియాడారు. భారతీయులు అమెరికా ఆర్థిక వ్యవస్థకు 20 బిలియన్ డాలర్ల వరకు సమకూర్చిన విషయాన్ని తాను అంగీకరిస్తానని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ అంకె ఇంకా పెరగాలని ఆశిస్తున్నట్లు వెల్లడించారు.

## జగన్ ఆ నింద నుంచి తప్పించుకునేందుకే శాంతిదూత ముసుగు ధరించాడు

సమీపంలోని పార్నపల్లి గ్రామంలో ఆయన అరాచకాలకు నేటికీ సజీవ సాక్ష్యాలు ఉన్నాయి” అని ఆరోపించారు.

తన రాజకీయ లబ్ధి కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిల మరణాలను జగన్ వేర్వేరుగా వాడుకుంటూ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సీఎం రమేష్ విమర్శించారు. “వివేకా హత్య కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేసి వైఎస్ భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసింది. ఈ హత్య వెనుక జగన్ హస్తం ఉందా లేదా అనే అంశంపై రాష్ట్రంలో ఓపెన్ పోల్ నిర్వహించాలి. ఒకవేళ ఆ పోల్‌లో జగన్‌కు ఎలాంటి సంబంధం లేదని తేలితే నేను రాజకీయాల నుంచే శాశ్వతంగా తప్పుకుంటా” అని సవాల్ విసిరారు.

ప్రజలకు జగన్ హత్యా రాజకీయాలపై పూర్తి అవగాహన వచ్చిందని, అందుకే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పుడు తాను చాలా మంచివాడినని చెప్పుకుంటూ జగన్ నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ వంటి మేధావులు కూడా పొంతన లేని వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో తమకున్న విశ్వసనీయతను పూర్తిగా కోల్పోతున్నారని సీఎం రమేష్ విమర్శించారు.

## ఎబోలాపై ఏపీ ప్రభుత్వం దృష్టి.. విమానాశ్రయాల్లో ప్రత్యేక నిఘా

విమానాశ్రయాల్లోనే ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.రాష్ట్రంలోని అంతర్జాతీయ ప్రయాణాలు జరిగే విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ విమానాశ్రయాలపై వైద్యారోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ వ్యవహారంపై అన్ని జిల్లాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎబోలా వైరస్ నియంత్రణకు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

కేవలం విమానాశ్రయాలే కాకుండా, రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులు, అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే రోడ్డు మార్గాల్లోనూ నిఘా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రయాణికులలో ఎవరికైనా ఎబోలా వైరస్ లక్షణాలు కనిపిస్తే, వారిని తక్షణమే ఐసోలేట్ చేసి క్వారంటైన్‌కు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే అప్రమత్తంగా ఉండటం అవసరమని అధికారులు పేర్కొంటున్నారు.

## ఇరాన్‌తో శాంతి ఒప్పందం.. తుది దశలో ఉందన్న ట్రంప్!

సరఫరా వ్యవస్థపై సానుకూల ప్రభావం పడే అవకాశం ఉంది.అయితే, ఈ ఒప్పందం పూర్తి స్వరూపం, ఏ దేశం పాత్ర ఏంటి అనే వివరాలను ట్రంప్ వెల్లడించలేదు. దీనిపై వైట్‌హౌస్ కూడా తక్షణమే ఎలాంటి అదనపు సమాచారం విడుదల చేయలేదు. తుది వివరాలపై చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే ఒప్పందాన్ని ప్రకటిస్తామని ట్రంప్ తన పోస్ట్‌లో ముగించారు.

## జగన్ రక్తచరిత్ర అందరికీ తెలుసు.. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ‘జీరో’నే: మంత్రి నారాయణ

కేటాయించిన నిధులను ఎందుకు వినియోగించలేదో జగన్ సమాధానం చెప్పాలని నారాయణ డిమాండ్ చేశారు. చివరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్వచ్ఛ భారత్ నిధులను కూడా జగన్ సర్కార్ దారి మళ్లించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలను నిర్వహించి, ఎలాంటి అవినీతి లేకుండా నిజాయతీగా ఉద్యోగాలను కేటాయించిందని స్పష్టం చేశారు. ఇంత మంచి జరుగుతుంటే ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వంపై జగన్ అండ్ కో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ‘మహానాడు’ వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. ఈసారి హైబ్రిడ్ విధానంలో (ప్రత్యక్షంగా, వర్చువల్ గా) మహానాడు ఉంటుందని... గతంలో మాదిరే రాజకీయ తీర్మానాలు, ఆమోదాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ఈ వేదికపై మాట్లాడే పూర్తి అవకాశం కల్పిస్తామన్నారు.తన పర్యటనలో భాగంగా నెల్లూరు పరమేశ్వరనగర్ వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మిస్తున్న మున్సిపల్ కార్పొరేట్ స్కూల్ ప్రాంతాన్ని నారాయణ సందర్శించారు. సామాన్య ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ధ్యేయంగా, స్విమ్మింగ్ పూల్‌తో సహా అన్ని రకాల ఆధునిక వసతులతో ఈ పాఠశాలను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. దాతల సహకారంతో నగరంలోని పలు మున్సిపల్ స్కూళ్లను కార్పొరేట్ స్థాయికి మారుస్తున్నామని, అలాగే ఏపీలోని 123 మున్సిపాలిటీల్లో రూ. 1,400 కోట్లతో డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ వివరించారు. మంత్రి పర్యటనలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు మేయర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 153 లక్షల టన్నుల చెత్త వదిలేసిన గత ప్రభుత్వం

మరో ఆరు ప్లాంట్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రెండేళ్లలో వీటిని పూర్తిచేసి చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేస్తాం’ అని రాష్ట్ర మంత్రి నారాయణ పేర్కొన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలో ఆపరేషన్ క్లీన్‌స్వీప్ కార్యక్రమాన్ని మంత్రి శనివారం ప్రారంభించి మాట్లాడారు. ‘రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, డంప్‌యార్డ్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు వారాల ప్రత్యేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్టు పేర్కొన్నారు.

**స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో మరింత మెరుగు**

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ.. గత ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో రాష్ట్రానికి ఐదు అవార్డులు వచ్చాయని, ఈసారి మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. బహిరంగ మూత్రవిసర్జన నివారణకు వినూత్న చర్యలు చేపడుతున్నామని, ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. విజయాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్‌కుమార్‌రెడ్డి, గొట్టుముక్కల రఘురామరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి కోసమే విదేశాలతో సంబంధాలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 24)

భారత్ పెంపొందించుకున్న అంతర్జాతీయ సంబంధాల ఉద్దేశం.. దేశ యువతకు ప్రయోజనం కలిగించడమేనని, ఉద్దేశపూర్వకంగానే ఈ విధానాన్ని అనుసరిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోదీ పేర్కొన్నారు. దేశంలోని 47 ప్రాంతాల్లో శనివారం ఏకకాలంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు ఆన్‌లైన్ పద్ధతిలో అందజేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. వివిధ దేశాలకు చెందిన ప్రపంచస్థాయి కార్పొరేట్లు భారత యువతను కొనియాడుతున్నాయని చెప్పారు. భారత అభివృద్ధి పయనంలో ప్రపంచమే భాగస్వామి కావాలనుకుంటోందని తెలిపారు. ఇటీవల తాను చేపట్టిన ఐదు దేశాల పర్యటనను ప్రస్తావిస్తూ, ప్రపంచస్థాయి సంస్థలు భారత యువత ప్రతిభ పట్ల ఆసక్తి చూపడం ఆనందంగా ఉందన్నారు. ఆయా దేశాలతో ప్రతి ఒప్పందం ఉపాధి అవకాశాల కల్పనతో ప్రత్యక్షంగా ముడిపడి ఉందన్నారు. 2047కల్లా వికసిత భారతాన్ని సాధించాలన్న ఆశయానికి అనుగుణంగా వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించి లక్షల ఉద్యోగాలు సృష్టిస్తున్నామని తెలిపారు. వాణిజ్యానికి, వాణిజ్య సంస్థలకు అనుకూలమైన వాతావరణ సృష్టి జరగాల్సిన అవసరాన్ని నూతన ఉద్యోగులంతా దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

**51 వేల మందికి నియామక పత్రాలు**


“దేశంలో వేలమంది యువజనులకు ఇది సుదినం. ఈరోజు 51 వేల మంది యువ అభ్యర్థులకు ప్రభుత్వోద్యోగాల నియామక పత్రాలు అందజేశాం” అని ప్రధాని పేర్కొన్నారు. రైల్వేలు, బ్యాంకింగ్, రక్షణ, వైద్య, విద్య తదితర రంగాల్లో నియామకం పొందిన యువజనులందరూ దేశ అభివృద్ధి పయనంలో భాగస్వాములు కానున్నారని చెప్పారు.

# రంగని సుబ్బారెడ్డి మృతి పట్ల ఏలూరి సంతపం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 24)

చిన్నగంజాం మండలం కొత్తపాలెం పంచాయతీ మూలగానివారిపాలెంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రంగని సుబ్బారెడ్డి ఆకస్మిక మృతికి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సంబశివరావు తీవ్ర సంతాపం ప్రకటించారు. పార్టీ పట్ల అంకితభావంతో, ప్రజల పట్ల సేవా తత్వంతో పనిచేసిన ఆయన మరణం పార్టీకి, గ్రామానికి తీరనిలోటు అని సుబ్బారెడ్డి మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియాజేసారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
18.05.26 సోమవారం

# మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## 12 క్లస్టర్లలో విస్తృత ఏర్పాట్లు చేయాలి

## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు



**(షణ్ముఖ వెలుగు, మార్టూరు, మే 24)**

తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలను నియోజకవర్గంలో ఈ నెల 27, 28 తేదీల్లో ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. క్లస్టర్ స్థాయిలో మహానాడు విజయవంతానికి విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ,బూత్ ఇన్చార్జులు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి మహానాడు విజయవంతానికి అనుగుణంగా నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో పార్టీ ఆవిర్భావం నుంచి సాధించిన విజయాలు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మండల అధ్యక్షులు, క్లస్టర్ పరిధిలో కే ఎస్ ఎస్ స్థాయి నుంచి ప్రతి నాయకుడిని ఆయా గ్రామాల పరిధిలో ప్రతి ఒక్కరిని ఆహ్వానించాలన్నారు. క్లస్టర్ వారీగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానాడు వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వర్చువల్ సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, మహిళా సాధికారత వంటి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మహానాడు వేడుకల సందర్భంగా పార్టీ జెండాలతో గ్రామాల్లో ప్రత్యేక ర్యాలీలు, సమావేశాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్లస్టర్ ఇన్‌చార్జులు, మండల నాయకులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు మహానాడు స్ఫూర్తిదాయక వేదికగా నిలవాలని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు.


# బ్రతికున్న మనిషిని చంపిన ఉపాధి సిబ్బంది

## చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

## ఉపాధి కార్యాలయంలో బాధితుడి ఆవేదన

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 24)**

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కలిగిన అధికారులే, నిర్లక్ష్యంతో ఒక సామాన్యుడి ప్రాణాలతో చెలగాటమాడిన సంఘటన మార్కాపురం ఉపాధి హామీ కార్యాలయంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగిన గుంటూరు భాస్కర్‌రెడ్డి అనే ఒక నిరుపేదను, బ్రతికి ఉండగానే 'చనిపోయినట్లు' రికార్డుల్లో నమోదు చేసి, ఆపై వివరణ అడిగిన బాధితుడిని అవమానించి పంపిన ఘటన మార్కాపురం ఉపాధి హామీ కార్యాలయ అధికారులకే చెల్లింది. తప్పు చేసిన అధికారిని నిలదీస్తే నిలదీసిన బాధితుడికే అవమానాలు ఎదురవుతున్నాయి. పశ్చిమ ప్రాంతంలో నూతనంగా జిల్లా ఏర్పాటు కావడంతో ఉన్నతాధికారులు కింది స్థాయి సిబ్బంది చేస్తున్న తప్పులను సరిచేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఒక వేళ తెలిసినా మనకెందుకులే అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నూతనంగా జిల్లాకు కలెక్టర్ రావడంతో కొంత మేరైనా అధికారులు పని చేస్తున్నారు. కాని ఉపాధి హామీలో మాత్రం కార్యాలయాల్లో పని చేసే సిబ్బంది పెత్తనం బాగా పెరిగిపోయింది. చేయి తడిపితే చాలు ఏ పని అయినా చేస్తారు. చేసిన తప్పును కూడా గట్టిగా కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. చాలా కాలంగా కార్యాలయాల్లో పని చేయడంతో వారి కి అటు రాజకీయంగానూ, ఇటు ఉన్నతాధికారుల్లోనూ పట్టు ఉంటుంది. తమను కదిలిస్తే కార్యాలయంలో పనులు జరగవు అనే స్థాయిలో ఉన్నారంటే వారు ఏ స్థాయిలో పైరవీలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.



| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 103 | ravendrareddy | ravendrareddy | gade | M | 32 | 18/11/2020 | AP-08-009-020-022/020464 18/11/2020 | |
| 104 | | lakshmi parvathi | | F | 24 | 18/11/2020 | AP-08-009-020-022/020464 18/11/2020 | |
| 105 | ravanamma | ravanamma | madireddy | F | 35 | 31/12/2020 | AP-08-009-020-022/020465 31/12/2020 | |
| 106 | veeraiah | veeraiah | gona | M | 29 | 12/3/2021 | AP-08-009-020-022/020467 [illegible] | |
| 107 | | rani* [illegible] | | [illegible] | [illegible] | [illegible] | [illegible] 12/3/2021 | Deleted w.e.f [illegible] Reason: unwilling to w[illegible] |
| 108 | | Gona Rani | | F | 32 | 12/3/2021 | AP-08-009-020-022/020467 12/3/2021 | |
| 109 | [illegible]haaskar Reddy | Bhaaskar Reddy* | gunturu | M | 27 | 15/5/2021 | AP-08-009-020-022/020468 15/5/2021 | Deleted w.e.f 21/10/2025, Reason: Person Expired |
| 110 | | khaasi vishalakshi | | F | 23 | 15/5/2021 | AP-08-009-020-022/020468 15/5/2021 | |
| 111 | [illegible]ulakshmi | bhulakshmi | [illegible] | [illegible] | [illegible] | 5/6/2021 | [illegible] | |
| 112 | Du[illegible] Bade Saheb | [illegible] Bade Saheb | Khasim Saheb | M | 65 | 12/3/2022 | AP-08-009-020-022/20471 4/4/2022 | |
| 113 | | Khasim Bee* | | F | 43 | 12/3/2022 | AP-08-009-020-022/20471 4/4/2022 | Deleted w.e.f. 5/11/2025 Reason: unwilling to work |
| 114 | Golamaru Nagarjuna Reddy | Golamaru Nagarjuna Reddy | Venkateswara Reddy | M | 35 | 22/3/2022 | AP-08-009-020-022/20472 22/3/2022 | |
| 115 | | Uma Maheswari | | F | 24 | 22/3/2022 | AP-08-009-020-022/20472 22/3/2022 | |
| 116 | Ankamma | Adipi Ankamma | Koteswara Rao | F | 39 | 23/4/2022 | AP-08-009-020-022/20473 1/5/2022 | |
| 117 | | Ananda Kumar | | M | 22 | 23/4/2022 | AP-08-009-020-022/20473 1/5/2022 | |
| 118 | | Prem Kumar | | M | 20 | 23/4/2022 | AP-08-009-020-022/20473 1/5/2022 | |
| 119 | Bopparaju Subbamma | Bopparaju Subbamma | B Nagaiah | F | 49 | 20/5/2023 | AP-08-009-020-022/20474 20/5/2023 | |
| 120 | | Bopparaju Venkata Nagarjuna | | M | 31 | 20/5/2023 | AP-08-009-020-022/20474 20/5/2023 | |
| 121 | | Bopparaju Venkata Naga Sai Kumar | | M | 27 | 20/5/2023 | AP-08-009-020-022/20474 20/5/2023 | |
| 122 | Ponigeti Hanumantha Reddy | Ponigeti Hanumantha Reddy | P Ramanareddy | M | 29 | 29/5/2023 | AP-08-009-020-022/20475 29/5/2023 | |
| 123 | | Botchu Lakshmisujatha | | F | 28 | 29/5/2023 | AP-08-009-020-022/20475 29/5/2023 | |
| 124 | Nune Balireddy | Nune Balireddy | N Venkatareddy | M | 26 | 23/6/2023 | AP-08-009-020-022/20476 5/7/2023 | |
| 125 | | ERUGULA MALLESWARI | | F | 21 | 23/6/2023 | AP-08-009-020-022/20476 5/7/2023 | |
| 126 | Ponigeti Ramana Reddy | Ponigeti Ramana Reddy | P Pedda Hanuma [illegible] | M | 53 | 23/6/2023 | AP-08-009-020-022/20477 [illegible] | |

**అసలేం జరిగిందంటే...?**

మార్కాపురం మండలం భూపతిపల్లి గ్రామానికి చెందిన గుంటూరు భాస్కర్‌రెడ్డి 2021, మే 15న ఉపాధి హామీ జాబ్ కార్డు (నంబర్: ఏపి-08-009-020-022/020468) మంజూరైంది. అప్పటి నుండి ఆయన క్రమం తప్పకుండా పనులకు వెళ్తూ తన జీవనోపాధిని సాగిస్తున్నారు. ఇలా ఉండగా, 2025, అక్టోబర్ 21న ఎటువంటి కారణం లేకుండా, భాస్కర్‌రెడ్డి బ్రతికి ఉండగానే ఆయనను 'మృతుడు' గా పేర్కొంటూ ఉపాధి హామీ అధికారులు ఆయన జాబ్ కార్డును క్లోజ్ చేశారు.

**అధికారుల అహంకారం.. బాధితుడి ఆవేదన**

తన జాబ్ కార్డు ఎందుకు క్లోజ్ అయ్యిందో తెలుసుకోవడానికి కార్యాలయానికి వెళ్లిన భాస్కర్‌రెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. ఉన్నతాధికారులను ఆవేదనతో వివరణ కోరగా, వారు సమాధానం చెప్పాల్సింది పోయి, "మా లాగిన్స్ అందరి దగ్గర ఉంటాయి... ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో, నీకు చేతనైనది చేసుకో" అంటూ నిర్లక్ష్యంగా, దౌర్జన్యంగా మాట్లాడారని బాధితుడు కన్నీటిపర్యంతమయ్యారు.

**ప్రశ్నార్థకమవుతున్న సామాన్యుడి హక్కులు**

ప్రభుత్వ రికార్డుల్లో తప్పులు జరగడం సర్వసాధారణం కావచ్చు. కానీ ఒక బ్రతికి ఉన్న వ్యక్తిని మరణించినట్లు చూపడం వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటి? దీనికి బాధ్యులెవరు? సామాన్యుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న అధికారులు ఇటువంటి అహంకారపూరిత ధోరణితో వ్యవహరించడం ఎంతవరకు సమంజసం? మార్కాపురం ఉపాధి హామీ కార్యాలయంలో జరుగుతున్న ఈ అవకతవకల పై ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ప్రత్యేక దృష్టి సారించి బాధితుడికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. మరి ఆ దిశగా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే...!

# కంచి పీఠాధిపతి ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే దామచర్ల కుటుంబం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 24)**

ఒంగోలు నగరలోని స్వాతి గ్రానైట్ యజమాని గూడ రామ్మోహన్ నివాసానికి ఆదివారం కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి విచ్చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి ఆశీస్సులు అందుకున్నారు. (తరువాయి 4లో...)

# 27, 28న నిర్వహించే మహానాడు పై మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సమావేశం

## క్లస్టర్ స్థాయిలో డిజిటల్ మహానాడును విజయవంతం చేయాలి

## రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 24)**

ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించే డిజిటల్ మహానాడు పై ఆదివారం నగరంలోని ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పరిచయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఈ నెల 27, 28 తేదీలలో నిర్వహించనున్న డిజిటల్ మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లలో రెండు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందని తెలిపారు. మొదటి రోజు ఎన్.టి.ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు గ్రామ, మండల, క్లస్టర్ స్థాయిలో నిర్వహించాలని సూచించారు. మహిళల భాగస్వామ్యం అధికంగా ఉండేలా చూడాలని కోరారు. రెండవ రోజు తీర్మానాలు ప్రవేశపెట్టి, (తరువాయి 4లో...)

# ప్రయాణం.. హాయిగా..!

## బస్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్, పారిశుధ్యంపై

## ఆర్టీసీ అధికారులు ప్రత్యేక దృష్టి

## ఆక్రమణలు తొలగించేందుకు

## పోలీసులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్



4లో..



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 24)**

జిల్లా కేంద్రమైన ఒంగోలు బస్టాండుకు వస్తున్న వారికి ప్రయాణం హాయిగా, సాఫీగా సాగేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బస్టాండు పరిసర ప్రాంతాలలో ఆక్రమణల తొలగింపు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రాంగణంలో పారిశుద్ధ్యముపై దృష్టి పెట్టారు.



# 27, 28న నిర్వహించే మహానాడు పై మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సమావేశం





క్లస్టర్ స్థాయిలో పార్టీ సీనియర్లను సన్మానించాలని తెలిపారు. యూనిట్ ఇంచార్జ్లు, బూత్ ఇంచార్జ్లు, గ్రామ కమిటీ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు అందరూ మహానాడులో పాల్గొనేలా ఆహ్వానించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సూచనల మేరకు నెల్లూరులో భారీ స్థాయిలో నిర్వహించాలనుకున్న మహానాడును పార్టీ అధిష్టానం రద్దు చేసి, క్లస్టర్ స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. కార్యకర్తలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రతి మండల కేంద్రంలో ఎన్టిఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, వచ్చే మహానాడు నాటికి అన్ని మండల హెడ్క్వార్టర్స్లో విగ్రహాలు ఏర్పాటు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి క్లస్టర్లో టిడిపి జెండా ఆవిష్కరణకు శాశ్వత దిమ్మెలు ఏర్పాటు చేయాలని తెలిపారు. క్లస్టర్ స్థాయిలో జరిగే మహానాడులో పార్టీ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం గ్రామ స్థాయి నుంచి పైస్థాయి వరకు నాయకులు అందరూ పాల్గొనాలని, మహిళలు, యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వచ్చే మహానాడు నాటికి సొంత భవనంలో మహానాడు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు. మే 27, 28 తేదీలలో క్లస్టర్ వారీగా హైబ్రిడ్ ఆన్లైన్ విధానంలో మహానాడు నిర్వహణపై మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ప్రతి క్లస్టర్లో మే 25న ముందస్తు సమావేశాలు నిర్వహించి మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, షేక్ ఆరిఫా, కాట్రాజు నాగరాజు, ఒంగోలు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి షేక్ షరీఫ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి బీరం అరుణారెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఒంగోలు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు మదన్, బోడపాటి వెంకట్, ఒంగోలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండపనేని శ్రీనివాసులు, గద్దె వెంకటకృష్ణ, కనిగిరి టౌన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ ఫిరోజ్, చీర్ల నాగార్జున యాదవ్, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేలు ఇంద్ర భూపాల్ రెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, కనిగిరి మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండ కృష్ణయ్య, మితుకుల శ్రీనివాసులు, పెద్ద చెర్లోపల్లి మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేమూరి రామయ్య, మూలే వెంకటేశ్వర్లు, పామూరు మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లా వెంకట లక్ష్మీ నరసింహారావు, షేక్ హాజీ గౌస్, మద్రిపూడి మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపిరెడ్డి శ్రీనివాస్రెడ్డి, మద్దూరి దాసు, కొండేపి మండల అధ్యక్షులు కొర్రపాటి వసంతరావు, టంగుటూరి మండల అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, జరుగుమల్లి మండల పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, పొన్నలూరు మండల ప్రధాన కార్యదర్శి మోరబోయిన మాల్యాద్రి, మార్కాపురం మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల శ్రీనివాసులు, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉడుముల చిన్నపరెడ్డి, కందుల విక్టర్ జస్తన్, కంభం మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోట వెంకట శ్రీనివాసరావు, ఆరేపల్లి మల్లికార్జునరావు, ఎర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, త్రిపురాంతకం మండల ప్రధాన కార్యదర్శి బొమ్మినేని లక్ష్మణరావు, దోర్నాల మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ మహబూబ్ సాహెబ్, గుండారెడ్డి వెంగళరెడ్డి, దర్శి టౌన్ ప్రధాన కార్యదర్శి బత్తుల త్రిశంకరనాథ్, కురిచేడు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిడతల నేమిలియ, దాసరి రవి, ముండ్లమూరు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కూరపాటి శ్రీను, రావూరి సుధాకర్, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రయాణం.. హాయిగా..!

ఈ ప్రయాణ ప్రాంగణ ఇన్ గేటు పక్కనే ఉన్న స్మశానం వద్ద తోపుడు బండ్లు, ఇతర ఆక్రమణలను ఆర్టీసీ, పోలీస్, మున్సిపల్ సిబ్బంది ఆదివారం తొలగించారు. ఇక్కడ ఆటోలను క్రమ పద్ధతిలో నిలిపేలా, నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే వారికి అవి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. తద్వారా ఇతర ప్రాంతాల నుంచి ఒంగోలుకు వచ్చి బస్టాండుకు వెలుపలే దిగేవారు వీటిని ఉపయోగించుకోవచ్చు. అంతేకాదు, బస్టాండు ప్రాంగణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచారు. ఇక్కడ ఉన్న ఓపెన్ టాయిలెట్లను తొలగించారు. అధునాతన టాయిలెట్లను నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ప్రాంగణం మొత్తం నిరంతరం శుభ్రంగా ఉంచేలా దృష్టి సారించారు. ఈ బస్టాండు నుంచి రాకపోకలు సాగించే వారికి ఎలాంటి అసౌకర్యము కలగకుండా ప్రయాణం హాయిగా, సాఫీగా సాగేలా పారిశుద్ధ్యము, ట్రాఫిక్ నియంత్రణ, మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రీజనల్ మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. జిల్లాలోని మూడు డిపోలలో ప్రయాణికులకు స్వచ్ఛమైన త్రాగునీటి కోసం ఆర్ఓ ప్లాంట్లను కూడా అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్టీసీ ఆర్ఎంతో పాటు డిపో మేనేజర్ చంద్రశేఖర్, ట్రాఫిక్ సూపర్వైజర్ ఫణి కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ శివప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాబ్జి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# తెలుగువీధిలో పోలీసుల కార్డన్ సెర్చ్ డ్రగ్స్, నేరాల నియంత్రణే లక్ష్యం

## సీఐ మల్లికార్జున







**(షణ్ముఖ వెలుగు, కంభం, మే 24)**

కంభం పట్టణంలోని తెలుగువీధిలో ఆదివారం తెల్లవారుజామున పోలీసులు భారీ ఎత్తున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

కంభం సబ్ డివిజన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో కంభం మండల ఎస్ఐ శివకృష్ణారెడ్డి, అర్ధవీడు మండల ఎస్ఐ నాంచారయ్య, బేస్తవారిపేట మండల ఎస్ఐ రవీంద్రారెడ్డి తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై క్షుణ్ణంగా పరిశీలించారు. నేరాల నియంత్రణ, డ్రగ్స్ నిర్మూలన, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ ప్రత్యేక సెర్చ్ నిర్వహించినట్లు సీఐ మల్లికార్జున తెలిపారు. అలాగే ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కంచి పీఠాధిపతి ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే దామచర్ల కుటుంబం



# ఎల్వోసీ అందజేత



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 24)**

మండలంలోని కడవకుదురుకు గ్రామనికి చెందిన ఏకాంబరం వినోద అత్యవసర వైద్యకై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసుతో మంజూరు చేసిన రూ.1,02,658 ఎల్వోసీ చెక్ జిల్లా టీడీపీ కార్యదర్శి నక్కల వీరరాఘవులు ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. గతకొద్ది కాలంగా ఏకాంబరం వినోద అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తిసుకుంటున్న క్రమంలో ఆమెకు సర్జరీ చేయాలని వైద్యులు చూచించగా టిడిపి జిల్లా కార్యదర్శి నక్కల వీరరాఘవులు విషయన్ని ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రూ.1,02,658 ఎల్వోసీ మంజూరు చేయించారు. ఆదివారం నక్కల వీరరాఘవులు ఎల్వోసీ మంజూరు పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

**అవోపా రాష్ట్ర జాయింట్ సెక్రటరి దేవిశెట్టి శేఖర్, రీజనల్ వైస్ ప్రెసిడెంట్ కూరపాటి సత్యనారాయణ అవోపా ఆధ్వర్యంలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రోత్సాహకాలు**

# విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలలో అధిరోహించాలి















**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 24)**
ద్యార్థులు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అవాపో రాష్ట్ర జాయింట్ సెక్రటరి దేవిశెట్టి శేఖర్, రీజనల్ వైస్ ప్రెసిడెంట్ కూరపాటి సత్యనారాయణలు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్‌జిఓ హెూం నందు ఈ మధ్య విడుదలైన జేఈఈ మెయిన్స్, పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వక్తలు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఇండ్లలో లక్ష్మీదేవి ఉంటుందనే నానుడి ఉందని, దానిని మీరంతా సరస్వతీదేవి వచ్చేలాగా పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మీకు మేము ఇచ్చే ఈ ప్రోత్సాహకాలతో మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని కోరారు. ఆ దిశగా ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ఉత్తమ విద్యార్థులుగా ఉన్న వారికి శాలువా, పూల మాల, మెమొంటో, మెడల్, బహుమతితో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షులు దివ్వెల కోటేశ్వరరావు, సెక్రటరీ పోతుగంటి నాగేశ్వరావు, ట్రెజరర్ పైడిమర్రి శ్రీనివాసరావు, మహిళా విభాగ్ సెక్రటరీ వై రామలక్ష్మి, ట్రెజరర్ పందిటి సుజాత, స్థానిక వైశ్య నాయకులు గునుపూడి చెంచు సుబ్బారావు, మువ్వల పార్థసారథి, యక్కలి శేషగిరిరావు, పేర్ల శ్రీనివాసులు (భవాని), నేరెళ్ల శ్రీనివాసులు, దివ్వెల మురళి, కార్యవర్గ, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. చివరగా పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల మండలాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బోధించిన పదో తరగతి సబ్జెక్టులలో 100% ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులు చవల మాల్యాద్రి, శివశంకర్‌లను కూడా ఘనంగా పూలమాలలతో సత్కరించారు.

ఉత్తమ సత్కారం అందుకున్న విద్యార్థులు వీరే....

జేఈఈ మెయిన్స్ నందు రాజా యాద్విక్ నిఖిల్ ఆల్ ఇండియా 830 ర్యాంకు సాధించాడు. పదో తరగతి ప్రయివేటు పాఠశాలల్లో చదివిన గంగిశెట్టి సాయి శరీస్మా 594 మార్కులు, కొండా నాగమణి 590, ఏమూరి యోజిత్ సాయి 589, ప్రభుత్వ పాఠశాలలో చదివిన పోతుగంటి నిరుపం తేజ 584, సిహెచ్ సాయి లిఖిత్ 571, చలువాది వేద శ్రీ 512 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో కొండా ఇందుజ (బైపీసీ) 942 మార్కులు, మునగా సాయి కృష్ణ (ఎంపిసి) 987, దివ్వెల సువీర్ (ఎంపిసి) 980, ఇంటర్ మొదటి సంవత్సరంలో శనిశెట్టి వెంకట లక్ష్మి కుందన (ఎంపిసి) 470 కి 465 మార్కులు, సామి లక్ష్మి సంతోషి (ఎంఈసి)లో 500 కి 485 మార్కులు సాధించారు.

## ఎంఎస్ఈ పార్కుకు నేడు భూమి పూజ



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 24)**
కందుకూరు నియోజకవర్గంలోని పశ్చిమప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. చిన్నతరహా పరిశ్రమలు, స్టార్టప్ లను స్థాపించేందుకు వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లె గ్రామం సమీపంలో 100 ఎకరాల్లో ఎంఎస్ ఎంఈ పార్క్ ఏర్పాటు కాబోతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం ఉదయం 10 గంటలకు వర్చువల్ విధానంలో మౌలికవసతుల ఏర్పాటుకు భూమిపూజ చేయబోతున్నారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యక్షంగా కార్యక్రమంలో పాల్గొంటారు. ముందుగా 20 ఎకరాలలో సుమారు రూ.9 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తారు. మీవీజు పార్కులో తారురోడ్లు, వరదనీటి కాలువలు, కల్వర్టులు, ఇంకా అనేక వసతులు ఏర్పాటు కానున్నాయి. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృషితో అయ్యవారిపల్లె ప్రాంతంలో ఎంఎస్ ఎంఈ పార్క్ ఏర్పాటు కాబోతుండడం పట్ల నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంఎస్ఎంఈ పార్కు కారణంగా అనేక సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఇంకా స్టార్టప్ కంపెనీలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా వలసలు అధికంగా ఉండే, వెనుకబడ్డ ప్రాంతమైన కందుకూరు నియోజకవర్గంలో నిరుద్యోగులకు, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే, వేలాదిమంది కూలీలకు ఉపాధి దొరుకుతుంది. మొత్తం మీద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృషితో పారిశ్రామిక అభివృద్ధికి బీజం పడుతుండడంతో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది.

## నిప్పులకొలిమిలా ఆంధ్రప్రదేశ్... తూర్పుగోదావరిలో 48.3 డిగ్రీలతో సీజన్ రికార్డు


**తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 48.3 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత నమోదు**

**రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో 44 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు**

**మరో 3 రోజుల పాటు తీవ్ర వడగాల్పులు తప్పవని ఏపీఎస్డీఎంఏ హెచ్చరిక**

**సోమవారం 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 166 మండలాల్లో వడగాల్పుల అంచనా**

**కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలకు అవకాశం ఉందని వెల్లడి**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 24)**
ఆంధ్రప్రదేశ్‌లో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలను నమోదు చేస్తున్నాడు. ఆదివారం (మే 24) తూర్పుగోదావరి జిల్లా చిట్యాల వద్ద ఈ సీజన్‌లోనే అత్యధికంగా 48.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. రాబోయే మూడు రోజుల పాటు ఇదే తీవ్రత కొనసాగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది.

ఆదివారం పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల మార్కును దాటాయి. తూర్పుగోదావరి జిల్లాలోని గోపాలపురంలో 48.3, ఉండ్రాజవరంలో 48.1 డిగ్రీలు నమోదవగా, పశ్చిమ గోదావరి జిల్లాలోని అత్తిలి, ఇరగవరం, తణుకులో 48.1 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. పల్నాడు జిల్లా పిడుగురాళ్లలోనూ 48.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

ఏలూరు జిల్లా కుక్కునూరులో 47.3, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీల తీవ్రత కనిపించింది. వీటితో పాటు కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని అనేక మండలాల్లో 44 నుంచి 47 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బాపట్ల జిల్లా నిజాంపట్నంలో 46.2, కాకినాడ జిల్లా కాజులూరులో 46.5, ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో 45.7 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డవ్వడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

సోమవారం (మే 25) కూడా ఎండల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రాష్ట్రంలోని 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 166 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా కోనసీమ, గోదావరి జిల్లాలు, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 నుంచి 47 డిగ్రీల వరకు చేరవచ్చని హెచ్చరించింది. విజయనగరం, మన్యం, కాకినాడ, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో 43 నుంచి 45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

ఒకవైపు ఎండలు మండిపోతున్నా, మరోవైపు ద్రోణి ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మార్కాపురం, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని సూచించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని అధికారులు సూచించారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడరాదని హెచ్చరికలు జారీ చేశారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మహానాడు నేపథ్యంలో 26న ఉచిత మెగా వైద్య శిబిరం

**పర్చూరులోని కొల్ల వారి కళ్యాణ మండపంలో శిబిరం**

**ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలను వినియోగించుకోవాలి**

**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే 24)**
పర్చూరు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా మహానాడు వేడుకల నేపథ్యంలో ఈ నెల 26వ తేదీ మంగళవారం పర్చూరు మండల కేంద్రంలోని కొల్లవారి కళ్యాణ మండపంలో భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఏలూరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్, నోవా అగ్రి గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో ప్రముఖ ఆసుపత్రుల నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నారు. గుంటూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఒంగోలు హెచ్‌సీజీ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు అస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్య నిపుణులచే గుండె, ఊపిరితిత్తుల సంబంధిత పరీక్షలు, హార్ట్ ఈసీజీ, ఈకో, బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు తదుపరి చికిత్స అందించనున్నారు. అదేవిధంగా వివిధ విభాగాలకు చెందిన వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య సలహాలు అందించడంతో పాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ.. సినీ రంగంలో మహానటుడిగా, రాజకీయాల్లో ప్రజానాయకుడిగా ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామాల వారీగా ప్రజలకు సమాచారం అందించి ఎక్కువ మంది హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.

## వేసవికాలం నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ సూరెడ్డి రాజేష్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 24)

వేసవికాలం నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూరెడ్డి రాజేష్ సూచించారు. ఎండల వల్ల రాత్రిపూట ఆరుబయట నిద్రించే అలవాటు ఉన్నవారు, తమ ఇంటికి ఖచ్చితంగా తాళాలు వేసుకుని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏదైనా పని మీద ఊరికి వెళ్లేటప్పుడు వరండాలలో లైట్లు ఆపి వెళ్ళాలన్నారు. విలువైన బంగారు, వెండి ఆభరణాలను ఇంట్లో ఉంచకుండా, బ్యాంకులలోని సేఫ్ లాకర్లలో భద్రపరుచుకోవడం మంచిదని సూచించారు. అవకాశం ఉన్నవారు తమ ఇళ్లకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలన్నారు. ఎవరైనా వేరే గ్రామాలకు లేదా దూరప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఆ సమాచారాన్ని పోలీస్ స్టేషన్‌లో తెలియజేస్తే, మీ ఇంటి పై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచుతారు. గ్రామంలోకి ఎవరైనా అనుమానాస్పద లేదా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయన్నారు. వేసవి సెలవుల కారణంగా పిల్లలు చెరువులు, వాగులు, బావులకు ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లకు భయపడి మీ వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయవద్దన్నారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 24)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా ఆదివారం విద్యార్థులతో ముందుగా పుస్తక పఠనం చేపించి అనంతరం వారికి క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగినది. ఇందులో విద్యార్థులు మంచి ప్రతిభను కనబర్చారు. అలాగే ఈరోజు కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు శాంతి నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ బాపూజీ పిల్లలకు స్నాక్స్ శీతల పానీయాలు అందించి వారి ప్రేమకు పాత్రులైనారు. బాపూజీకి గ్రంథ పాలకుడు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొత్తం 40 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు.

# కనీస మానవ హక్కుల పోరాటానికి పునరంకితమవుదాం

### డిఎంఆర్ శేఖర్, బి రఘురాం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 24)

ప్రస్తుతం దేశంలో మృగ్యమవుతున్న కనీస మానవ హక్కులను పరిరక్షించేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటాల స్ఫూర్తితో ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని వాయిస్ సంస్థ జాతీయ అధ్యక్షులు డి.ఎం.ఆర్ శేఖర్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురాం పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ నిర్వహించిన "మహత్ చెరువు మానవ హక్కుల ఉద్యమం"కు వందేళ్లు పూర్తయిన సందర్భంగా వాయిస్, స్ఫూర్తి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో, వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల సమన్వయంతో ఒంగోలు సిపిఐ కార్యాలయ సెమినార్ హాల్లో మేధోమదన సదస్సు నిర్వహించారు. సదస్సులో తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సదస్సును ప్రారంభించిన వాయిస్ సంస్థ జాతీయ అధ్యక్షులు డి.ఎం.ఆర్ శేఖర్ మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 16.4 శాతం షెడ్యూల్ కులాలు, 5.6 శాతం షెడ్యూల్ తెగలు, 50 శాతం వెనుకబడిన వర్గాలు, ఐదు శాతం ముస్లింలు ఉన్నప్పటికీ విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో నానాటికి వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత, నిరుద్యోగులు, అసంఘటిత కార్మికులకు ప్రత్యేక సామాజిక పెన్షన్ వర్తింపజేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురాం మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకోవడానికి ప్రజలు నిరంతర పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సదస్సు సమన్వయకర్తలుగా స్ఫూర్తి సంస్థ అధ్యక్షుడు, విశ్రాంత ఐఆర్ఎస్ ఉద్యోగి బివి రావు, మన్నం ప్రసన్నరాజులు వ్యవహరించారు. వాయిస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం సుబ్బారావు, డిబిఎస్ యూ ప్రతినిధి పి చిట్టిబాబు మానవ హక్కులు, సాధికారత, బడ్జెట్–సబ్ ప్లాన్, ఫ్రాంక్లిన్ సుధాకర్, దళిత క్రైస్తవ రిజర్వేషన్లు వంటి అంశాలపై ప్రసంగించారు.

భోజనం అనంతరం నిర్వహించిన సదస్సులో విసికే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఏంజె. విద్యాసాగర్, దళిత మహాసభ అధ్యక్షుడు నూకతోటి బాబూరావు, బహుజన కెరటాలు ప్రతినిధి పల్నాటి శ్రీరాములు, ఎరుకుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మోహన్ కుమార్ ధర్మా, మాల ఉద్యోగుల జెఎసి అధ్యక్షుడు తుళ్ళిమల్లి అశోక్, డిహెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కరవది సుబ్బారావు, కెవిపిఎస్ కార్యదర్శి బి.రఘురాం, కెఎన్ పీఎస్ ప్రధాన కార్యదర్శి దుడ్డు వెంకట్రావు, ప్రముఖ కవి కత్తి కళ్యాణ్, ప్రముఖ నాటక రచయిత పాటిబండ్ల ఆనందరావు, డిబిఎస్యూ జిల్లా మహిళా ప్రతినిధి శిరీష, లిబరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిటితోటి శోభన్, జై భీమ్రావ్ భారత్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారావు, పాలడుగు విజేంద్ర బహుజన్, విద్యుత్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి తేళ్ల అంజయ్య, ఎమ్ ఆర్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వాయిస్ సంస్థ ప్రచురించిన "విజయవాడ డిక్లరేషన్", కత్తి కళ్యాణ్ సంపాదకత్వంలో ప్రచురించిన "మనకాలం" పత్రిక, "ప్రజాకాంక్ష" అంబేద్కర్ ప్రత్యేక సంచికలను ఆవిష్కరించారు. ఈ సదస్సులో పలు రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల ప్రతినిధులు, న్యాయవాదులు, విశ్రాంత ఉద్యోగులు, యువజన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# శతక పద్య కంఠస్థ పోటీలో ఆలూరు శ్రీనిధికి ప్రథమ బహుమతి



### ద్వితీయ బహుమతి సాధించిన కే హారిక
### బహుమతులను అందజేసిన శ్రీ గిరి దేవ స్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 24)


ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చిన్మయ మిషన్ తోడ్పాటుతో శ్రీగిరి గో క్షేత్ర భవన్‌లో ఆదివారం వేమన శతకం పై నిర్వహించిన పద్య కంఠస్థ పోటీలో పలు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఎస్ పద్మావతి పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. వేమన శతక పద్యాల కంఠస్థ పోటీలో ఆలూరు శ్రీనిధికి ప్రథమ బహుమతి లభించింది. కె హారిక ద్వితీయ బహుమతిని సాధించింది. ఏ నిరంజన్ రాజుకు కన్సోలేషన్ బహుమతి లభించింది. శ్రీగిరి దేవస్థానం ధర్మ కర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలను అభినందించడంతోపాటు వారికి బహుమతులను అందచేసారు. టీటీడీ ధర్మాచార్య ఎంవిఎస్ శాస్త్రి నిర్వహణా సహకారం అందించారు. ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ చిన్మయ మిషన్ తోడ్పాటుతో ప్రతి ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీగిరి గో క్షేత్ర భవన్ లో పాఠశాలల విద్యార్థులకు శ్రీగిరి చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలతో పాటు భారత భాగవత రామాయణాలు, భగవద్గీత వంటి మహోన్నత గ్రంథాల పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మానవీయ విలువలు వ్యక్తిత్వ వికాసం దేశభక్తి వంటి అంశాలపై కూడా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. తెలుగు భాషా సాహిత్య సంస్కృతులపై క్విజ్ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు ఆలూరు ఝాన్సీ రాణి తెలిపారు. బాలవిహార్ శిక్షణా తరగతుల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు.



# ఉదయగిరి బృందావనం ఆధ్వర్యంలో భారీ ఉచిత మెడికల్ క్యాంప్

## 300 మందికి పైగా వైద్య సేవలు అందించిన అడ్వకేట్ మల్లికార్జునరావు








(షణ్ముఖ వెలుగు, కంభం, మే 24)

కంభం మండలంలోని ఉదయగిరి బృందావనం కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన కంటి, గుండె, ఆర్థోపెడిక్, స్త్రీల వ్యాధుల ఉచిత మెడికల్ క్యాంపుకు భారీ స్పందన వచ్చింది. స్థానిక అడ్వకేట్ ఉదయగిరి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో శాంతిరాం కంటి ఆసుపత్రి కర్నూలు వారిచే ఉచిత కంటి మరి గుండె ఆపరేషన్ల శిబిరం, మృదుల మోహన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మార్కాపురం వారిచే కంభంలోని ఉదయగిరి బృందావనం కల్యాణ మండపంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపుకు ప్రజలు భారీగా పాల్గొన్నారు. ఈ క్యాంప్‌లో శాంతిరాం ఆసుపత్రి కర్నూలు వైద్య సహాయ నిపుణులు బి నాగార్జున, వెంకట్ కంటి పరీక్షలు నిర్వహించారు. ఇంకా అవసరమైన వారికి కార్డియాలజి సహాయ నిపుణులు శౌర్య, ప్రీతి గుండెకు సంబంధించిన బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేశారు. సుమారు 75 మందిని పరీక్షించి 25 మందికి కంటిలో అద్దం అమర్చే ఐఓఎల్ ఆపరేషన్లు ఉచితంగా చేయడానికి కర్నూలు శాంతిరాం కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులో తీసుకు వెళ్లారు. గుండెకు సంబంధించిన 35 మంది రోగులకు ప్రత్యేక తేదీలు ఇవ్వడం జరిగింది. ఇంకా ఈ ఉచిత క్యాంపులో మృదుల మోహన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మార్కాపురం ఎముకలు కీళ్ళు నరాల స్పెషలిస్ట్ డాక్టర్ మోహన్ సాయికృష్ణ యామా రోగులను పరీక్షించి ఎముకలు కీళ్ళు నరములకు సంబంధించిన నొప్పుల ఆయింట్మెంట్లు, నొప్పుల స్ప్రేలు, ఎముకలు, కీళ్లు, నరముల మందులు ఉచితంగా అందజేశారు. స్త్రీల వ్యాధుల స్పెషలిస్ట్ సంతాన సాఫల్య నిపుణురాలు గైనకాలజిస్టు డాక్టర్ మృదుల నాయుడు గోదాసు స్త్రీల వ్యాధుల రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంప్‌కు మొత్తం 300ల మంది ప్రజలు పాల్గొని తమ వ్యాధులకు పరీక్షలు చేయించుకున్నారు. ఈ క్యాంప్‌లో న్యాయవాది ఉదయగిరి మల్లికార్జునరావు, ఉదయగిరి తిరుపతమ్మ, లంకా నరసింహారావు, కాల్వ బాలరంగయ్య, సందు నారాయణ, పగిడి వెంకట రమణ, యర్రంశెట్టి బాలయ్య, పాలబత్తిని శ్రీనివాసులు, ఉదయగిరి వెంకటేశ్వర్లు, శ్రీరామ్ వెంకటేశ్వర్లు, మన్నెపల్లి తేజ, కాల్వ కార్తీక్, చిన్నకేశవుల రమేష్‌లు తమ సహకారాన్ని అందించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లు, భోజనాలు వసతి కల్పించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించిన ఉదయగిరి బృందావనం కల్యాణ మండలం నిర్వాహకులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భీమవరంలో విషాదం

## మద్యం మత్తులో బైక్‌ను కరెంటు స్తంభాన్ని ఢీకొని వ్యక్తి మృతి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 24)

భీమవరంలో మద్యం మత్తులో బైక్‌ను కరెంటు స్తంభాన్ని ఢీకొని మృతి చెందిన విషాద సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఊల్ల పాలెం ఎస్టీ కాలనీకి చెందిన వ్యక్తి భీమవరం ఎస్టీ కాలనీలోని తన బంధువుల ఇంటికి వచ్చాడు. అక్కడ కొలుపుల కార్యక్రమం జరుగుతుండగా అతను మద్యం సేవించాడు. అనంతరం బైక్ పై ఇంటికి వెళుచుండగా మార్గ మద్యంలో బైక్ కంట్రోల్ తప్పి భీమవరం చెరువు ఎదురుగా ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చింతాడ ఆనంద్ మాదిగ పాస్టర్ ఎస్సీ కుల సర్టిఫికెట్

**రద్దు డ్రామా మంద కృష్ణ మాదిగ దే**
**ఎస్సీ వర్గీకరణ సుప్రీం కోర్టుచే తీర్పు ఇప్పించిన మోడీకి**
**గొడుగు పట్టిన కృష్ణ మాదిగ**
**బీసీసీ క్రైస్తవ మాదిగ పాస్టర్ చింతాడ ఆనంద్ సుప్రీంకోర్టు తీర్పు వెనక**
**మోడీ ప్రయోజిత కృష్ణ మాదిగ కుట్ర ఉంది**
**దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు**
**నీలం నాగేంద్రరావు ఆరోపణ**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 24)

చింతాడ ఆనంద్ అను ఎస్సీ మాదిగ కుల సర్టిఫికెట్ కలిగిన క్రిస్టియన్ చర్చి పాస్టర్ కుల సర్టిఫికెట్ రద్దు మోడీ, చంద్రబాబు, మందకృష్ణ మాదిగది అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేందర్రావు ఆరోపించారు. ఆదివారం సమితి కార్యాలయంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ విజయనగరం జిల్లాకు చెందిన చింతాడ ఆనంద్ ను మాదిగ క్రిస్టియన్ చర్చి పాస్టర్ తనపై రెడ్డి కులస్తులు దాడి చేశారని, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడం కృష్ణ మాదిగ ప్రయోజిత కార్యక్రమం అని అన్నారు. చేబ్రోలు పోలీస్ స్టేషన్లో నమోదైన ఈ ఎస్సీ, ఎస్టీ కోర్టులో, జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు ఫిర్యాదు కొట్టేసిన హైకోర్టు తదుపరి కోర్టు దాకా తీసుకెళ్లడం కృష్ణ మాదిగ కనుసన్నల్లో జరిగిందన్నారు. కరెక్టుగా సంవత్సరంలో పగడాల ప్రవీణ్ హత్య జరిగిన రోజునే చింతాడ ఆనంద్ పాస్టర్ హత్య కేసులో సుప్రీం కోర్ట్ తీర్పు వెనుక కృష్ణ మాదిగ, మోడీ ఉన్నారన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు, మాదిగ ఉపకులాలకు న్యాయం చేసిన దేవుడనే కమలనాథులకు కాళ్లు మొక్కిన కృష్ణ మాదిగ సుప్రీంకోర్టు తీర్పులో మాల మాదిగ వర్గీకరణ 29 రాష్ట్రాల్లో కేవలం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రమే అమలు జరిగితే మిగతా 27 రాష్ట్రాల్లో అమలుకు ఎందుకు మాట్లాడలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఎస్టీ కులాల్లో వర్గీకరణ జరగాలని, ఎస్సీ కులాల్లో క్రిమిలేయర్ అమలు జరగాలని ఆదేశాలిచ్చినా మోడీ ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు, తెలంగాణ రేవంత్‌రెడ్డి సర్కార్ ఎందుకు అమలు చేయలేదన్నారు. ఓవైపు ఆంధ్రాలో తెలుగుదేశంపార్టీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు దళిత క్రైస్తవులపై దాడులు చేస్తూ కుల సర్టిఫికెట్లు రద్దు చేస్తూ దళిత క్రైస్తవులను జైలుకు పంపిస్తుంటే కృష్ణ మాదిగ ఎందుకు నోరు మెదపటం లేదన్నారు. విజయనగరం జిల్లా నుండి చింతాడ ఆనంద్ బాపట్ల జిల్లా వచ్చి చర్చి నిర్మించి పాస్టర్ గా పనిచేస్తూ ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టి జిల్లా కోర్టు నుండి సుప్రీంకోర్టు దాకా వెళ్లి ఎస్సీ సర్టిఫికెట్, ఎస్సీ, ఎస్టీ కేసు పోరాటం వెనక బిజెపి కమలం పార్టీ మోడీ, అమిత్ షా ల అనుచరుడు కృష్ణ మాదిగ ఉన్నారన్న విషయాన్ని మాల మాదిగలు కృష్ణ మాదిగకు తొత్తులుగా మారిన పల్నాటి శ్రీరాములు లాంటి మేక వన్నె నక్కజిత్తులు నాయకులు తెలుసుకోవాలన్నారు. ఆదివారం సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావుతో పాటు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమన్ రవి, తానికొండ ఆనంద్, వేలూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

## మూడు రోజుల పాటు జరగనున్న ఎన్టీఆర్ నాటకోత్సవాలు




(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, మే 24)

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా చీమకుర్తి పట్టణ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నాటకోత్సవాలు ఈ నెల 26, 27, 28 తేదీలలో చీమకుర్తిలోని తూర్పు బజార్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద జాతీయస్థాయి ఆహ్వాన నాటక ప్రదర్శనలు మూడు రోజులపాటు ప్రదర్శించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్, జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు. ప్రతి రోజూ సాయంత్రం 7 గంటలకు తూర్పు బజార్ మహిళలచే కోలాట ప్రదర్శన జరుగును, తదనంతరం నాటికలు ప్రదర్శించబడతాయన్నారు. మొదటి రోజు 26వ తేదీ మంగళవారం రాత్రి 9 గంటలకు "భక్త ప్రహ్లాద", (శ్రీ నళినీ ప్రియ కూచిపూడి నృత్యనికేతన్ విద్యార్థినులు 40 మందితో) ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ ఒంగోలు వారి ప్రదర్శన, రెండవ రోజు 27వ తేదీ బుధవారం రాత్రి 9 గంటలకు తెలుగు కళాసమితి, విశాఖపట్నం వారి "చిటికెన వేలు " నాటిక, 10 గంటలకు శ్రీ నళినీ ప్రియ కూచిపూడి నృత్యనికేతన్, ఒంగోలు వారి "ఎన్టీఆర్ నృత్యరూపకం", 11 గంటలకు అమెచ్యూర్ డ్రమాటిక్ అసోసియేషన్, చిలకలూరిపేట వారి "ఆలితో సరదాగా" నాటిక ప్రదర్శనలు, మూడవ రోజు 28వ తేదీ గురువారం రాత్రి 9 గంటలకు అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి " ఇంద్రప్రస్థం " నాటిక, 10 గంటలకు గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారి "అమ్మ చెక్కిన బొమ్మ " నాటిక ప్రదర్శనలు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఎన్టీఆర్ అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు.

# సంప్రదాయేతర ఇంధన వనరులతోనే ఇంధన సమస్యకు పరిష్కారం



### పీఎం సూర్యఘర్ పథకంతో అందరికీ లాభదాయకం

### త్వరలోనే అర్హులైన వారికి కొత్త పెన్షన్లు, ఇళ్లు మంజూరు

### ప్రకాశం జిల్లా పర్యటనలో మంత్రి గొట్టిపాటి







**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 24)**

సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంతోనే ఇంధన సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి ఆదివారం పర్యటించారు. సంతమాగులూరు మండలంలో వివిధ గ్రామాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. బండివారిపాలెంలో పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించారు. బండివారిపాలెం నుంచి కేజీ రోడ్డు వరకు రూ.3 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రజలకు అంకితం చేశారు. సూర్యఘర్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ఎక్కడో యుద్ధం వస్తే గ్యాస్, పెట్రోల్, డీజిల్ కోసం మనం ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇంధన పొదుపులో భాగంగా పగటిపూట సూర్యుని వేడితో ఉత్పత్తి అయ్యే సోలార్ విద్యుత్ ను సమర్థవంతంగా వినియోగించుకుంటే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. దేశ వ్యాప్తంగా పీఎం మోదీ సూర్యఘర్ పథకాన్ని కోటి కనెక్షన్లతో అమలు చేస్తుంటే... సీఎం చంద్రబాబు ముందుచూపుతో రాష్ట్రానికి 20 లక్షల సోలార్ కనెక్షన్లు కేటాయించేలా చర్యలు చేపట్టారని గొట్టిపాటి పేర్కొన్నారు. అందులో ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షల కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. 2 కిలోవాట్ల పరిమితి వరకు ఎస్సీలకు ఉచితంగా సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సూర్యఘర్ పథకంతో అన్ని వర్గాల వారికీ లాభదాయమే అన్న మంత్రి గొట్టిపాటి, మూడు కిలోవాట్ల ప్లాంట్లకు బీసీ వర్గాలకు రూ.98 వేలు, ఓసీ వర్గాలకు రూ.78 వేలు సబ్సిడీ అందుతుందన్నారు.



చెట్లు నాటాలని పిలుపునిచ్చిన మంత్రి గొట్టిపాటి..



బీటీ రోడ్డును ప్రారంభించిన అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూడగ్రామాల్లో ఇది వరకు మట్టి రోడ్లు ఉండేవన్నారు. అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు గ్రామ, గ్రామాన సిమెంట్, తారు రోడ్లు వేస్తున్నారని వెల్లడించారు. దీనితో కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇప్పుడు 45 నుంచి 47 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని చెప్పారు. ఉష్ణోగ్రతలు తగ్గాలంటే అందరూ చెట్లు నాటి వాటిని సంరక్షించాలని ప్రజలకు మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటాలన్నారు. అదే విధంగా మిన్నెకల్లు గ్రామంలో రూ.18 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. సుమారు 48 విలేజ్ హెల్త్ క్లినిక్ లు త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. అనంతరం చవిటిపాలెంలో జనచైతన్య హౌసింగ్ సహకారంతో నిర్మించిన ప్రగతి భవన్ ను మంత్రి గొట్టిపాటి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ప్రభుత్వం చేసేవి ప్రభుత్వం చేస్తుందని., ప్రజలు చేసేవి ప్రజలు చేయాలన్నారు. అదే విధంగా గత ప్రభుత్వం అన్యాయం చేసిన ఒంటరి, వితంతు పెన్షన్ల లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పెన్షన్లు మంజూరు చేసిందన్నారు. కొంచెం ఆర్థిక వెసులుబాటు చూసుకుని కొత్త పెన్షన్లు కూడా మంజూరు చేస్తామని ఇప్పటికే సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. అర్హులైన లబ్ధిదారులకు కొత్త ఇళ్లను మంజూరు చేసే విషయాన్ని కూడా సీఎం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.



# జగన్ మళ్లీ సీఎం అవుతారని చంద్రబాబుకు భయం పట్టుకుంది

### కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్న అంబటి

### అందుకే చంద్రబాబు వైసీపీపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శ

### చంద్రబాబు, లోకేష్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపణ

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 24)**

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రస్థాయిలో పెరిగిందని, దాని నుంచి దృష్టి మళ్లించేందుకే సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే భయం చంద్రబాబుకు పట్టుకుందని, అందుకే నిరంతరం వైసీపీపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. వైఎస్ కుటుంబానికి పులివెందులలో ఎన్నడూ ఓడిపోయిన చరిత్ర లేదని ఆయన గుర్తుచేశారు.

చంద్రబాబు నియంతలా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, అధికారంలోకి వచ్చాక రూ.3.5 లక్షల కోట్లు అప్పు తెచ్చిన కూటమి ప్రభుత్వం ఆ నిధులతో రాష్ట్రానికి ఏం చేసిందని అంబటి ప్రశ్నించారు. వైసీపీని తిట్టడం తప్ప వీరికి పాలన చేతకావడం లేదన్నారు. రాష్ట్రంలో పంటలకు గిట్టుబాటు ధర లేదని... మొక్కజొన్న ధరలపై ప్రశ్నిస్తే గోడౌన్లపై దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ యుద్ధాల నెపంతో పెరిగిన నిత్యావసరాల ధరలను తగ్గించి ప్రజలపై భారం పడకుండా చూసే కనీస ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయడం లేదని, చంద్రబాబు, లోకేష్ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు.

# పరిశ్రమను కాపాడుకోవాల్సిన పరిస్థితి వచ్చింది: బాలకృష్ణ

### ఏపీఎఫ్డీసీ ప్రమాణ స్వీకార కార్యక్రమం

### ఈ కార్యక్రమానికి హాజరైన బాలకృష్ణ

### తెలుగు సినిమాలకు వస్తున్న ఆదాయంలో 70 శాతం ఏపీ నుంచే వస్తోందన్న బాలయ్య

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 24)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటక అభివృద్ధి సంస్థకార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏపీని తెలుగు చిత్ర పరిశ్రమకు ఒక ప్రధాన కేంద్రంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 1975లో ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభమైన ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, విభజన తర్వాత 2017లో ఏపీలో ప్రత్యేకంగా ఏర్పాటయిందని గుర్తుచేస్తూ.. ఇది ఇండస్ట్రీ అభివృద్ధికి ఒక కొత్త అధ్యాయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి కందుల దుర్గేష్‌లతో కలిసి తామంతా టాలీవుడ్ పురోగతి కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

తెలుగు సినిమాలకు వస్తున్న మొత్తం కలెక్షన్లలో సుమారు 70 శాతం ఆదాయం ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే వస్తోందని బాలకృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. ఏపీలో అద్భుతమైన సహజ సిద్ధమైన లొకేషన్లు ఉన్నాయని, తాను నటించిన 'అఖండ' సినిమా షూటింగ్‌ను కూడా రంపచోడవరంలోనే జరిపినట్లు ప్రస్తావించారు. "నేను చేసినన్ని సినిమాలు ఏపీలో బహుశా మరెవ్వరూ చేసి ఉండరు" అని చెప్పారు. షూటింగ్‌ల కోసం సింగిల్ విండో అనుమతుల విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు.

ప్రస్తుతం పరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్షోభంపై బాలకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో టెక్నాలజీ లేనప్పుడే సినిమాలు త్వరగా పూర్తయ్యేవని, ఇప్పుడు సాంకేతికత పెరిగినప్పటికీ నిర్మాణంలో ఆలస్యం జరుగుతోందన్నారు. షూటింగ్‌లు తగ్గిపోవడంతో అనేక సినీ యూనియన్లు పనులు లేక ఇబ్బందులు పడుతున్నాయని, చాలామంది పంపిణీదారులు థియేటర్లకు తాళాలు వేసుకునే దారుణమైన పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు సినిమా ఎలా ఉండాలో ఆలోచించేవాళ్లం, కానీ ఇప్పుడు పరిశ్రమను బ్రతికించాల్సిన పరిస్థితి వచ్చింది" అని వ్యాఖ్యానించారు. నిర్మాతలు ఎక్కువ సినిమాలు తీసి థియేటర్లను బ్రతికించాలని పిలుపునిచ్చారు.



# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 24)**

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. పట్టణంలోని గాంధీచౌక్‌లో పురపాలక శాఖ ఆధ్వర్యంలో శనివారం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా చీపురు పట్టుకొని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని, రాష్ట్రాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే యువత చైతన్యంతో ముందుకు సాగాలన్నారు. నంద్యాల పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత, స్వచ్ఛమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కూరగాయల మార్కెట్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వ్యాపారులు, ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ బండి శేషన్న, ఎంఈ గురప్ప యాదవ్, డీఈ నాగభూషణ్ రెడ్డి, అధికారులు మురళీధర్, లక్ష్మీనారాయణ శర్మ, శివ ప్రసాద్ రెడ్డి, శబరిష్, విక్రం, భాస్కర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com